ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం I 21 I జూన్ I 2025 పేజీలు 4


## 26 వరకు 'నషా ముక్త్ భారత్ అభియాన్

2



# బోనం.. వైభోగం

నాగిరెడ్డిపేట్,జూన్20(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని చినుర్ గ్రామంలో దుర్గమ్మకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు అలకరించిన ఇంటికో బోనం చొప్పున డప్పు చప్పుళ్లు,డీజే సప్పుళ్ల మధ్య దుర్గమ్మ ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మాకు గౌరవం ఏది?



నామినేటెడ్ ప్రతినిధుల ఆవేదన

కేంద్ర ప్రభుత్వ పథకాలపై దిశ సమీక్ష

హాజరైన ఎంపీ షెట్కార్ దృష్టికి సమస్యల నివేదన

4

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి, జూన్ 20



# ఉత్సాహంగా.. ఉల్లాసంగా ఒలింపిక్ రన్



నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి జూన్ 20: ఒలింపిక్ అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో అట్ట హాసముగా ప్రారంభమైన ఒలింపిక్ రన్. రాష్ట్ర ఒలంపిక్ సంఘం ఆదేశాలమేరకు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్.ఆర్ చౌరస్తా నుండి ఒలంపిక్ రన్ ముఖ్యఅతిథిగా జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ పి ఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఒలంపిక్ టార్చ్ , జెండాను ఊపి ఒలంపిక్ రన్ ను ప్రారంభించారు.అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఒలంపిక్ ప్రపంచ దేశాలన్నీ ఈ క్రీడల్లో పాల్గొంటారని ప్రతి క్రీడాకారుని కల ఒలంపిక్ క్రీడల్లో పాల్గొనడం ఆశయమని అన్నారు. ఒలంపిక్ డే సందర్భంగా జిల్లా ఒలంపిక్ సంఘం నిర్వహించిన ఒలంపిక్ రన్ క్రీడాకారులు విద్యార్థులు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. చదువుతోపాటు అందరి విద్యార్థులకు క్రీడలు చాలా అవసరమని ప్రతి విద్యార్థి ఏదైనా ఒక క్రీడను ఎంచుకొని అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా జాతీయ జెండాను అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించాలని ఆకాంక్షించారు. ఈ ఈ సందర్భంగా ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది విధులను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ సంఘం సభ్యులు మరియు నిజామాబాద్ నగర ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ సిఐ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.రాజా రాజేంద్ర చౌరస్తా నుండి ప్రారంభమైన పరుగు పెద్ద బజారు, గాంధీ చౌక్ నుండి బస్ స్టాండ్ మీదుగా కలెక్టర్ మైదానం వద్దకు చేరుకొని జాతీయ క్రీడాకారుల నుండి ఒలింపిక్ టర్చ్ ను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి కి అందాచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఒలంపిక్ రన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఒలంపిక్ టోర్నమెంట్ జరిగే దానికి సన్నద్ధంగా ప్రతి సంవత్సరం ఒలింపిక్ రన్ నిర్వహిస్తారని 2028 లో జరిగే ఒలింపిక్ టోర్నమెంట్ కు క్రీడాకారులు సన్నదము కావడానికి ఒలింపిక్ నిర్వహిస్తారని అన్నారు. ప్రతి విద్యార్థి ఏదొక ఒక్క ఆటలో నైపుణ్యం కలిగి ఉండాలని, ఆలా వున్నప్పుడే మానసికముగా శరీరకముగా ఆరోగవంతుడిగా ఉంటాడని అన్నారు. ఈ ఒలింపిక్ రన్ ను విజయవంతం చేసిన అన్ని పాఠశాల యాజమాన్యలకు, వ్యాయమ ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నుడా చైర్మన్ కేశ వేణు,ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, చైర్మన్ అంద్యాల లింగయ్య, డి ఈ ఓ అశోక్, జిల్లా క్రీడాలా అధికారి ముత్తేన్న, ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి భూమారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, గాధరి సంజీవరెడ్డి, విజయకాంత్ రావు, రాజా గౌడ్, ఒమార్, విద్యాసాగర్ రెడ్డి, గోపి రెడ్డి, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, సాయిలు, వెంకటేశ్వర్, రమేష్ ప్రశాంత్ కుమార్, స్వామి, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు,వ్యాయమ ఉపాధ్యాయులు,క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 26 వరకు 'నషా ముక్త్ భారత్ అభియాన్'

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజాజ్యోతి జూన్ 20: మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుంచి 26 వరకు నిర్వహించనున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది.



వారం రోజుల పాటు చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిజామాబాద్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు. ఈ నెల 25 మాదకద్రవ్యాల నియంత్రణ అంశం పై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని అన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల గురించి ప్రజలు సమాచారం అందించేందుకు వీలుగా వివిధ టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు.

మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి, ఆ వ్యసనం బారి నుండి బయటపడేలా వారిని డీఅడిక్షన్ కేంద్రాలలో చేర్పించి తగిన చికిత్స జరిపిస్తూ కౌన్సిలింగ్ ఇప్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రూపొందించిన గోడ ప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో నిజామాబాద్ జోన్ డీఎస్పీ సోమనాథం, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డీఐఈఓ రవికుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడే అంతర్జాతీయ యోగా దినోత్సవం

బోధన్ ప్రజాజ్యోతి జూన్ 20.యోగా చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు నిత్యం యోగా చేయడం అలవర్చుకోవాలని భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షుడు పసుపులోటి గోపి కిషన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని షర్బతి కెనాల్ రోడ్ లో గల మహాలక్ష్మి కళ్యాణ మండపంలో అంతర్జాతీయ యోగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బోధన్ పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## విద్యార్థులకు దుస్తుల పంపిణీ

బోధన్ ప్రజాజ్యోతి జూన్ 20.బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ ఏర్పాటు సందర్భంగా విద్యార్థులకు దుస్తువులను అందజేశారు.ఎస్ బీ ఐ బ్యాంక్ రాకాసిపేట్ బ్రాంచ్ తరఫున యూనియన్ సెక్రటరీ నాగరాజు, అసిస్టెంట్ సెక్రటరీ రాధిక, లాలయ్యలు అనాథ విద్యార్థులు అయిన నవ్యశ్రీ, మాహిన్ బేగం, మధుప్రియ, నాగలక్ష్మి, ఆదిత్యలకు ఒక్కొక్కరికి ఒక జత చొప్పున దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, ఉపాధ్యాయులు కృష్ణ, నగేష్, వనిత పాల్గొన్నారు.



## అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు ఆపాలి

**మైలారం బాలు వినతి**

ఆర్మూర్, జూన్ 20 (ప్రతినిధి):ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్ శివారులో ఉన్న సర్వే నంబర్ 202/3లో అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మైలారం బాలు నేతృత్వంలో బాధితులు ఆర్మూర్ ఆర్డీవోకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.వారు అందించిన వివరాల ప్రకారం, 5 గుంటల భూమి బోరిగెల ప్రశాంత్‌కు పట్టాదారు హక్కుతో ఉండగా, రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగల నర్సారెడ్డి అనధికారంగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టాడని తెలిపారు. అసైన్డ్ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు నిషేధించబడినప్పటికీ, ఆక్రమణదారులు పట్టాదారుల పేర్లతో బోర్డులు పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మైలారం బాలు మాట్లాడుతూ, “ఇది అసైన్డ్ భూమి, దీనిపై ఎలాంటి అక్రమ నిర్మాణాలూ సహించము. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు,” అని హెచ్చరించారు.

## నేడు ఫుడ్ పెస్టివల్

నిజామాబాద్ కలెక్టరేట్ ప్రజా జ్యోతి జూన్ 20 నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మెప్మా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఈ నెల 21న శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. మహిళ సంఘాల సభ్యులు, వీధి విక్రయదారులు, చిరు వ్యాపారాలు చేసేవారు ఈ కార్యక్రమంలో వారు తయారు చేసిన తిను బండారాల ఉత్పత్తులు ప్రదర్శన, అమ్మకాలు ఉంటాయని అన్నారు. కావున నగర ప్రజలు, అధికారులు, అన్ని వర్గాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని మెప్మా సభ్యులు, వీధి విక్రయదారులకు చేయూతను అందించాలని కమిషనర్ కోరారు.



# ఇందిరమ్మ ఇల్లు నిరు పేదల సొంతింటి కల

**- వినయ్ రెడ్డి**

ఆర్మూర్, జూన్ 20 (ప్రజాజ్యోతి)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరమ్మఇండ్ల నిర్మాణానికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, ఎనలేని కృషి చేస్తున్నారు, దీనిలో భాగంగా జిల్లా ముఖ్య నాయకులతో ఇన్చార్జి మినిస్టర్ తో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ నియోజకవర్గంలో మంజూరైనటువంటి 3500 ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టుటకు దృఢ సంకల్పంతో ఉన్నారు, దీనిలో భాగంగా పేదలకు ఇంటి నిర్మాణం భారం కాకుండా అతి తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం చేపడుతున్న జర్మనీ టెక్నాలజీ పద్ధతిని పలువురు నాయకులతో కలిసి పరిశీలించి నియోజకవర్గంలో అమలు చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ టెక్నాలజీ ద్వారా పేదలకు ఇంటి నిర్మాణ భారం తగ్గుతుందని దీనితో పాటు సమయ భావం తగ్గుతుందని పేర్కొన్నారు .ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన అలంబిదారులు తక్కువ ఖర్చుతో నిర్మించుకొని ఇందిరమ్మ కళా సహకారం చేయాలని తెలిపారు.



# బంజారా సవా సంఘ్ మండల అధ్యక్షుడిగా మాలవత్ సుధీర్ నాయక్

మోర్తాడ్: జూన్ 20 ప్రజాజ్యోతి : జిల్లాలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో భాగంగా ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఎన్ని కల నిర్వాహణ అధికారి భూక్యా లక్ష్మన్ నాయక్ ఏడిఈ ,తాజా మాజీ బంజారా సేవా సంఘ్ జిల్లా అధ్యక్షుడు భూక్యా చంద్రు నాయక్ ,ఆర్మూర్ డివిజన్ ఎన్నికల పర్యవేక్షకుల బాదావత్ శర్మ నాయక్ ఆధ్వర్యంలోబాల్కోండ నియోజకవర్గంలోని శుక్రవారం మోర్తాడ్ మండల ఎన్ని కలు నిర్వహించారు. మోర్తాడ్ మండల బంజారా సవా సంఘ్ మండల అధ్యక్షుడు గా మాలవత్ సుధీర్ నాయక్ , ప్రధాన కార్యదర్శి గా మాలావత్ వినోద్ నాయక్, ఉపాధ్యక్షులుగా మాలవత్ కిషన్ నాయక్ లను తాండా నాయక్, కార్భారీలు ప్రజాప్రతినిధుల సమక్షంలో ఏక గ్రీవవముగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ... బంజారా బిడ్డలు అందరూ కలిసి ఇలా ఐకమత్యంతో ఉండాలని, జాతి పట్ల అంకితభావంతో నిజాయితీ తోపని చేయాలని, సేవాలాల్ జగదాంబ ఆశీర్వాదం తో ముందుకు సాగాలని అన్నారు. జాతి ఉన్నతిని కాపాడాలని అన్నారు.నూతనంగా ఎన్నికైన కార్య వర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి నూతన కార్యవర్గ సభ్యుల కు శుభాకాంక్షలు తెలిపారు.

# మైనర్ బాలికతో అసభ్య ప్రవర్తన

**-పోక్సో కేసు నమోదు**



నాగిరెడ్డిపేట్,జూన్20(ప్రజాజ్యోతి):నాగిరెడ్డి పేట్ మండలంలో గోపాల్ పెట్ గ్రామంలో మైనర్ బాలిక పట్ల అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది.ఎస్సె మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గోపాల్ పెట్ గ్రామానికి చెందిన బుడగ జంగం ఆల్ఫా గత 10 రోజుల క్రితం బాలిక ఇంట్లో ఎవరులేని సమయంలో చూసి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని,బాలిక తల్లి పిర్యాదు చేసారు. బాలిక తల్లి పిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసి,బాలికను సఖీ కేంద్రాన్ని తరలించి నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.



# కొనసాగుతున్న వంద రోజుల ప్రణాళిక

ఎల్లారెడ్డి, జూన్ 20:( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ రెండవ వార్డులో తడి–పొడి చెత్త వేరు చేసే అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించడంతోపాటు, స్థానిక ప్రజలకు ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్ మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని, ప్రతి శుక్రవారం "ఫ్రైడే – డ్రైడే"గా నిర్వహిస్తూ ప్రజల్లో జాగ్రత్తలు తీసుకునే అలవాటు పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఈ క్రమంలోనే ఈ రోజు రెండవ వార్డులో దోమల నివారణకు మందు పిచికారి చేపట్టడం జరిగింది.ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గుంటలు, డ్రైనేజీల్లో ఆయిల్ బాల్స్ వేయాలని ఆమె సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైనా తాము ప్రజలకు అందుబాటులో ఉంటామని, అవసరమైన సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె తెలియజేశారు.ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేసినట్టు పేర్కొంటూ, పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండేందుకు కావలసిన సమాచారాన్ని అందుకుంటారని పేర్కొన్నారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రాంతీయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు, ఆయన సూచనల మేరకు కార్యకర్తలు ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాల్లో క్రియాశీలంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

రామారెడ్డి జూన్ 20 (ప్రజా జ్యోతి)అడ్డూరి ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన కన్నయ్య గారి రాజేష్ ఇటీవల మరణించడం వలన భారతీయ జీవిత బీమా సంస్థ వారు బీమా డబ్బులు చెల్లించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివో వీరేశలింగం, ఏజెంటు సల్ల కృష్ణమూర్తి, జీవిత బీమా సంస్థ తరపున చెక్కు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.

# కుటుంబ కలహాలతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 20కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం తాడ్కోల్ శివారులోని డబుల్ బెడ్రూం కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాడ్కోల్ శివారులోని డబుల్ బెడ్రూం కాలనీలో నివాసముండే ఇందూరు రాజుకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.అయితే కొన్నాళ్లుగా వీరంతా హైదరాబాద్లో నివాసముంటున్నారు.ఇటీవల తాడ్కోల్కు వచ్చిన రాజు ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ ఘటన శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది.కుటుంబ కలహాలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# మత్తు పదార్థాలు.. సమాజానికి పట్టిన చీడపురుగులు..

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 20.కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనార్థాల పట్ల అవగాహన కల్పించెలా కామారెడ్డి జిల్లా నొడెల్ ఆఫీసర్ షేక్ సలాం ఆధ్వర్యంలో శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు ఈసందర్భంగా షేక్ సలాం మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలు వాడకంఅనేది సమాజానికి పట్టిన చీడ పురుగు వంటిదని,తెలిసి తెలియక మత్తు పదార్థాలకు అలవాటై యువత యొక్క బంగారు బ్రతుకు నాసనమైపోతుందని,యువత యొక్క శారీరక,మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్చిన్నం చేస్తున్నాయని, నిషేధిత మత్తు పదార్థాల వాడకం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని,మత్తు పదార్థాల అమ్మేవారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని,అలాగే అమ్మేవారు తారసపడిన వారిపై పోలీసులకు పిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, గవర్నమెంట్ బాలికల మరియు కోఎడ్యుకేషన్ విధ్యార్థులు పాల్గొన్నారు.



# నామినేటెడ్ ప్రతినిధులకు గౌరవం ఏది?



**సమావేశం దృష్టికి తెచ్చిన నాయకులు**

**కేంద్ర ప్రభుత్వ పథకాలపై దిశ సమీక్ష**

**హాజరైన ఎంపీ సురేష్ షెట్కర్**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 20. ఐడిఓసి లో పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ అధ్యక్షతన దిశ సమీక్ష నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మెంబర్ కార్యదర్శిగా పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో 22 డిపార్ట్మెంట్లకు సంబంధిత అధికారులతో కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో నామినేటెడ్ ప్రతినిధులకు వారి స్థానాలలో సరైన గౌరవం లభించలేదని చైర్మన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇట్టి విషయమై నామినేటెడ్ ప్రతినిధులకు గౌరవం పొందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ శాఖ తరపున డ్రోన్లను విరివిగా ఉపయోగిస్తూ యువతకు డ్రోన్ల నిర్వహణపై శిక్షణను ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించడం అయినది. అలాగే సేంద్రియ ఎరువులు గురించి వాణిజ్య పంటల గురించి రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ ఏడి కి ఆదేశించడం అయినది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వ్యవసాయ శాఖ సహాయక సంచాలక భవనం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. విద్యాశాఖ జిల్లాలోని పాఠశాల వారీగా పిల్లల యొక్క ఎన్రోల్మెంట్ ను పెంచాలని, అన్ని స్కూళ్లలో టాయిలెట్స్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని లేనిచో త్వరితగతిన పూర్తి చేయాలని విద్యాశాఖను, డిఆర్డిఓ ను ఆదేశించడం అయినది. ఉపాధి హామీ పథకం పని దినాలు 50 లక్షలకు పెంచే విధంగా తీర్మానం చేయడం జరిగినది. కామారెడ్డి జిల్లాలో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలు ఎక్కువగా ఉండటం వలన పని దినాలు పెంచాలి కాబట్టి 22 లక్షలగా ఉన్న పని దినాలను 50 లక్షల పని దినాలుగా పెంచాలని తీర్మానించడమైనది. అంగన్వాడి సెంటర్లలో మౌలిక వసతులు పెంచాలని భవనాల నిర్మాణాలు చేపట్టాలని సఖి సెంటర్ నిర్మాణపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని ఆదేశించడం అయినది. కామారెడ్డి మున్సిపాలిటీ అమృత్ కార్యక్రమం కింద త్రాగునీటి సమస్యను 100% పూర్తి చేయాలని నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని ఆదేశించడం అయినది. మరియు ప్రధానమంత్రి కృషి సంచాయోజన క్రింద కామారెడ్డి జిల్లాను చేర్చాలని, వాటర్షెడ్ పథకానికి కామారెడ్డి జిల్లాను అనుసంధానం చేయాలని తీర్మానించి ప్రతిపాదనలు పంపాలన్నారు.

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో విద్యుత్తు లైన్లో పెంపునకు అడిగారు. బాయింపల్లి గ్రామంలో రెండు పోల్స్ తాగునీటి కొరకు వేయించాలని ఆదేశించడం అయినది పిట్లం మండలంలో ఒక కిలోమీటర్ రోడ్డు మరమ్మతులు ఫారెస్ట్ అనుమతులు యుద్ధ ప్రాతిపదిగిన పూర్తి చేయాలని ఫారెస్ట్ డిఎఫ్ఓ ని ఆదేశించడం అయినది మరియు నేషనల్ హైవే పోచారం అభయారణ్యంలో ఉన్న 1.5 కిలోమీటర్ భూమి ఫారెస్ట్ అనుమతులు తీసుకోవాలని నిర్ణయించారు.

కొత్త నేషనల్ హైవే నిర్మాణంలో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని వారికి నోటీసులు పంపి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రమాద సూచికలు మరియు మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది. శివనగర్ సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలన్నారు మరియు ఎన్ హెచ్ 44 4 మండలాలకు ఉపయోగపడే అండర్ ప్రాసెస్ రోడ్డును ఏర్పాటు చేయాలని ఆదేశించడమైనది. మరియు సదాశివ నగర్ మండలం పోలీస్ స్టేషన్ వద్ద అండర్ ప్రాసెస్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఎల్లారెడ్డి శాసనసభ్యులు కోరడం జరిగినది. 161 హైవే ఎన్వోసీలు ఇప్పించి ఆగిపోయిన భూ నష్టపరిహారం రైతులకు ఇప్పించాలని ఆదేశించడం అయినది. ఎల్లారెడ్డి శాసనసభ్యులు హౌసింగ్ నిర్మాణానికి ఇసుక మొరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని హౌసింగ్ పీడీ కి ఆదేశించడం అయినది మరియు హెల్త్ ప్రైవేట్ హాస్పిటల్స్ పైన నిగు పెంచాలని గ్రామాలలో ప్రబలే సీజన్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు నియంత్రణలు చేపట్టాలని కుటుంబ నియంత్రణ మరియు ఇతర ఆపరేషన్లు నిబంధనలు మేరకు పనిచేసే విధంగా పర్యవేక్షించాలని తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ.. అంగన్వాడి సెంటర్లలో మౌలిక వసతులు కల్పించాలని, అలాగే స్కూల్ టాయిలెట్స్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఉపాధి హామీ కింద అంగన్వాడి భవనాలు మరియు గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేస్తామని, ఇంకా ఏమైనా పెండింగ్ సమస్యలు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది. అలాగే పిట్లం రోడ్డు పనులు వేగవంతం చేస్తామని, సేఫ్టీ నిబంధనలు పాటించే విధంగా చూస్తామని ఇట్టి సమావేశంలో విలువైన సూచనలు చేసిన పార్లమెంట్ సభ్యులు మరియు శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అధికారులకు అందరూ కూడా శాఖల వారీగా తీసుకున్న చర్యలు వివరాలను నెక్స్ట సమావేశానికి తీసుకురావాలని తెలియజేశారు.

శాసనసభ్యులు మాట్లాడుతూ.. ఈ సమావేశం వలన ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగిందని ప్రజలకు మెరుగైన సేవలను మనమందరం అందించాలని అధికారులు అందరూ ఇటివిశాలపై దృష్టి సాధించాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు పోగుల కవిత మరియు నడిపి నగేష్ మరియు జాదవ్ నౌషా నాయక్ మరియు దేశముఖ రాజు అధికారులు పాల్గొనడం జరిగినది.

# లేబర్ కార్డ్ కార్మికుల సమస్యల పై స్పందించాలి




### భవన నిర్మాణ రంగాల కమిటీ సంఘం డిమాండ్

రామారెడ్డి జూన్ 20 (ప్రజా జ్యోతి)రామారెడ్డి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం, మండల కమిటీ వారు మాట్లాడుతు.కొత్తగా లేబర్ కార్డ్స్, రెన్యువల్ కార్డ్స్, అప్లై చేయడం లేదు, అదేవిధంగా పాత కార్డులను రెన్యువల్ చేయడం లేదు జిల్లాలోని మీ సేవ కేంద్రాలలో సర్వర్ బిజీ అని గత సుమారు 20 రోజుల నుండి సర్వర్ పని చేయడం లేదని అంటున్నారు. జిల్లా కార్మిక అధికారి తక్షణమే స్పందించి కొత్త కార్డులను అదేవిధంగా పాత కార్డులను రెన్యువల్ చేసుకునే విధంగా సర్వర్ సమస్య లేకుండా సహకరించాలని డిమాండ్ చేశారు.కార్మికులకు,చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రతిసారి మీ సేవ కేంద్రాలకు వెళ్లడం సర్వర్ బిజీ అనడంతో మళ్లీ తిరిగి వెళ్ళిపోవడం జరుగుతుంది. ఇలాంటి సమస్యతో పనులను కూడా చేసుకోలేకపోతున్నాము మా పనుల్లో ఆటంకాలు జరుగుతున్నాయి కనుక ఉన్నత అధికారులు ఈ యొక్క కార్మిక సంఘాల సమస్యపై స్పందించి తక్షణమే న్యాయం చేయాలని రామారెడ్డి మండల కమిటీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ దేమే రవి, ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి పూసల శివ,కోశాధికారి ఆకుల రాజయ్య,ప్రచార కార్యదర్శి రాచమల్లు, శ్రీనివాస్, పొక్కిలి బాలకిషన్, కంచర్ల ఏవన్, మంగళపల్లి నారాయణ, పందిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి

ఎల్లారెడ్డి, జూన్ 20(ప్రజా జ్యోతి) డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినారాయణ అన్నారు. శుక్రవారం మాదక ద్రవ్యాల వ్యతిరేకపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాదక ద్రవ్యాలతో జరిగే నష్టాలను వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతీ ఒక్క యువకులు నడుం బిగించాలన్నారు. చదువుకునే వయస్సులో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మత్తు పదార్థాలు ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తూ ఎంతో మంది జీవితాలు మధ్యంతరంగా ఆగిపోతున్నాయన్నారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మారకద్రవ్య నిషేధంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకాంత్, కళాశాల మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమన్వయకర్త డా. వి. శంకరయ్య, అధ్యాపకులు జంగం శివకుమార్, అమరేశం ప్రభాకర్ రావు, డాక్టర్ అరుణ్ కుమార్, నాగనిక, డాక్టర్ సిద్ధు రాజు, రాణి, డాక్టర్ గంగారెడ్డి, చంద్రకాంత్, డాక్టర్ గోదావరి తదితరులు పాల్గొన్నారు.




## భూ సమస్యల దరఖాస్తులు స్వీకరణ

రామారెడ్డి జూన్ 20 (ప్రజాజ్యోతి )రామారెడ్డి మండలం కేంద్రంలో శుక్రవారం రైతు వేదిక ప్రాంగణంలో రైతుల భూముల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల ద్వారా 186 దరఖాస్తు స్వీకరించినట్లు తాసిల్దార్ ఉమ లత, ఆర్ ఐ,బి.రవికాంత్ తెలిపారు.ఈ సదస్సులో రెవెన్యూ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

